REGD. NO. M. 3152

22—8—52 శుక్రవారం

# పాటూరు రైతుపై కమ్యూనిస్టు నాయకత్వాన పందమందిదాడి!

ESTD: 1930
జమీన్‌రైతు
THE ZAMIN RYOT. NELLORE.
2 అణాలు.

## రైతు ఆత్మరక్షణచేసుకోడంలో ఇద్దరికి ప్రమాదకరమైన గాయాలు!

### మడవ తగాదా పర్యవసానంగా జరిగిన సంఘటన

సంపుటి 24 | మేనేజింగ్ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు | సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 34

# కాంగ్రెస్‌లో తుపాను

## పాటిల్ ఝంఝామారుతంపై ఇండోర్‌లో తుదినిర్ణయం?

గత వార్లయిదేండ్ల కాలంలో ఆంధ్రలో జరిగిన చరిత్ర యీనాడు బొంబాయిలో పునరావృత మౌతున్నట్లుంది. రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర కాంగ్రెస్‌ల మధ్య ఉండవలసిన, ఉండదగిన స్నేహ, సోదర సంబంధాలను గురించి నెత్తిన నోరుపెట్టుకొని మొత్తుకున్నా, ఆనాడు ఆంధ్రా కాంగ్రెస్ మాటపాలకించే నాధుడు లేకపోయిన కారణంగా, ఒకటిగా వుండవలసిన కాంగ్రెసు, ఆంధ్రాలో పైకి ఒకటిగానే కన్పించినా, యదార్థానికి రెండు వైరుధ్యపార్టీలుగా తయారై, కాంగ్రెస్ స్వవినాశానికి దారితీసింది.

ఈచరిత్రే యీనాడు బొంబాయిలో తిరిగి పునరావృతమౌతున్నది. బొంబాయిలో కాంగ్రెస్‌కు అఖండవిజయం చేకూర్చి, సోషలిస్టు, కమ్యూనిస్టు, షెడ్యూల్డుకాస్ట్ అంబేద్కర్ వగైరా దిగ్దంతులవంటి రాజకీయ ప్రత్యర్థులను మట్టికరిపించిన బొంబాయిరాష్ట్ర కాంగ్రెసుకు, ఆరాష్ట్ర ప్రభుత్వానికి పొత్తు కలవటం లేదు. "ఏరుదాటినమీద తెప్పతగులబెట్టినట్లు" యెన్నికల విజయానంతరం కాంగ్రెస్ ప్రభుత్వాలు కాంగ్రెసుసంఘాలను గుర్తించకుండా, ప్రభుత్వవిషయాలలో కాంగ్రెసుతో ముందుగా ఆలోచించకుండా చిత్తమొచ్చినరీతి పరిపాలన సాగించటంవల్ల కాంగ్రెస్ ప్రతిష్ట సన్నగిల్లి పోతూందని, యీపద్ధతిమార్చాన్ని అగ్రనాయకత్వం అతిత్వరగా వారించాలని, అందులకు అవసరమైన సవరణలు చేసినయెడల కాంగ్రెసును సంస్కరించాలని, లేకుంటే కాంగ్రెసును రద్దు చేయుటకు యుక్తమని శ్రీ యస్. కె. పాటిల్ గారు "Mend or End" అనే నినాదాన్ని లేవదీశారు.

యిది కొత్తగా అధికారం చేపట్టినవారికి, అధికారంకొరకే కాంగ్రెసులోకి దూరినవారికి, కాంగ్రెసుపరివారాన్ని ఆకాంక్షించేవారికి, కొంత మింగుడుపడకున్నా వాస్తవ దృక్పథ రహితులకు ప్రజాస్వామిక రాజకీయమాధ్యులకు వింతగా తోచవచ్చును. కాని పాటిల్ సూచించినదానిలో కొత్తగాని, వింతగాని ఏమీలేదు.

కాంగ్రెసుప్రభుత్వాలు కాంగ్రెసుకు బాధ్యతవహించి పనిచేయాలా లేదా? అనే సాధారణ ప్రశ్నమాత్రమే యిమిడియున్నది. కాంగ్రెసు ప్రభుత్వాలు నెలకొల్పుటకు కారణభూతమైన కాంగ్రెసుసంస్థకు కాంగ్రెసు మంత్రులు లోబడియుండవలసినదేగాని కాంగ్రెసుసంఘాలు కేవలం చెలికాండ్రుగాదుగదా? ఈ విషయమై ఆచరణయోగ్యమైన స్పష్టమయిన విధానం రూపొందాలనిమాత్రమే పాటిల్

● తరువాయి 4 వ పేజీలో

## చెన్నరాష్ట్ర ఇనాంరైతు మహాసభ

### 23 తేది మద్రాసులో

హైకోర్టు, సుప్రీంకోర్టులు, ఎస్టేట్ ఎబాలిషన్ ట్రిబ్యునల్సు వగైరాల తీర్పుల ఫలితంగా, శిస్తుతగ్గింపుచట్టం, ఎస్టేట్ అబాలిషన్ చట్టాలలో రైతుల కనుకూలంగా జరుగవలసిన మార్పులను చర్చిస్తూ, మద్రాసు ప్రభుత్వంవద్దకు, సెలెక్టుకమిటీవద్దకు 26 తేది రాయబారం వెళ్లుటకుగాను చెన్నరాష్ట్ర ఇనాంరైతు మహాసభ, మద్రాసులో యీనెల 23 తేదిన శ్రీ కుప్పుస్వామి అయ్యర్ గారి అధ్యక్షతన జరుగనున్నది. శ్రీ గౌతు లచ్చన్నగారు అధ్యక్షులుగా ఆహ్వానసంఘం యేర్పడి పనిచేస్తున్నది.

## ఇనాంరైతురక్షణకు ఆర్డినెన్సు: యలమంచిలి మహాసభ అభ్యర్థన

"అప్పటి ప్రభుత్వ అవసరాలకొరకున్నీ, రాజుల మెప్పుపొందుటకున్నీ జమీందార్లు, యినాందార్లు ప్రభుత్వము-రైతులమధ్య శిస్తులు వసూలుచేసే మధ్యదళారీలుగా పుట్టినవారేగాని భూమిపై కుడివారంహక్కు యినాందార్లకెన్నడూన్నూ లేదు. అసలు రాజాకేలేని యీ కుడివారంహక్కు, వారివద్ద దానంపొందిన యినాందారుల కెక్కడ నుండి వస్తుంది" అంటూ యీనెల 17 వ తేదిన విశాఖజిల్లా యలమంచిలిలో శ్రీ వీరునాయుడు స్మారకమందిరంలో జరిగిన పదవ ఆంధ్రరాష్ట్ర ఇనాంరైతు మహాసభను ప్రారంభిస్తూ, కృషికార్ లోక్‌పార్టీ నాయకులు సర్దార్ గౌతు లచ్చన్న యం. యల్. ఏ. గారు, ఇనాం గ్రామాలలోని రైతుల కుడివారం హక్కుల రక్షణకు ప్రభుత్వం తక్షణచర్యలు గైకొనాలన్నారు.

మహాసభకు వివిధ ఆంధ్ర జిల్లాలలోని యినాంగ్రామాలనుండి విశేషంగా ప్రతినిధులు విచ్చేసి, 1936 యినాములుకూడ తక్షణం రద్దుపరచి, అన్ని యినాములకున్నూ శిస్తు తగ్గింపు చట్టం అనువర్తింపచేయాలని, ఏటికెదురీతగా భిన్న కొత్తగా పుట్టుకవచ్చిన హైకోర్టు, సుప్రీంకోర్టులతీర్పుల దుష్ఫలితం రైతులపై పడకుండా, చట్టమును తక్షణం ఆర్డినెన్సుద్వారా సవరించవలెననే నినాదాలతో సభాప్రాంగణమంతా మార్మ్రోగింది.

నెల్లూరు వెంకట్రామానాయుడుగారు అస్వస్థతవల్ల రాలేకపోయినందున మహాసభకు శ్రీ అరిభ్రూడి రామనాధంగారు అధ్యక్షత వహించారు.

### తీర్మానములు

ఇనాములుగ యివ్వబడిన గ్రామాలలో, భూములలో ఇనాందార్లకు పాలుపాక్కు (కుడివారం) లేదనియు, శిస్తువసూలుహక్కుమాత్రమే కలదనియు, కావున యిందుకు భిన్నంగావచ్చిన కోర్టులతీర్పులు వర్తింపకుండ రైతుల శాశ్వతపరాయతీహక్కును కాపాడవలెననియు తదనుగుణ్యంగా ఎస్టేటుకుగల నిర్వచనమును సవరించి హెచ్చుశిస్తుల వసూళ్లను అరికట్టాలనియు, తక్షణమే ఎస్టేటు కాదని తీర్పుయివ్వబడిన ఇనా

● తరువాయి 4 వ పేజీలో

ముమ్మరంగా రైతులపై కమ్యూనిస్టుల హింసావిధానం యేరీతిలో వుండబోయేది మొన్న కోవూరుతాలూకా పాటూరులో జరిగిన సంఘటన రుజువుచేస్తున్నది.

ఇటీవల రామరమణుడు కృషికారిలో సమ్మెకు నాయకత్వంవహించిన హెడెం దశరథరామరెడ్డి, పాటూరు పంచాయతీబోర్డు అధ్యక్షుడు చిట్టమూరు వెంకటరెడ్డికుమారుడు దశరథరామరెడ్డి 17 తేది సాయంత్రం 4 గంటలప్రాంతము మడవలవద్ద వివాదపడ్డారని, చిట్టమూరు దశరథరామరెడ్డి రామరమణుడు దశరథరామరెడ్డితో తనతండ్రివద్దకువచ్చి మాట్లాడి పరిష్కరించుకోమన్నాడని, ఆవిధంగానే ఇద్దరూ వెంకటరెడ్డి వద్దకు వచ్చారని, అచ్చట మడవ తగాదాలో వెంకటరెడ్డి, దశరథరామరెడ్డిగార్ల మధ్యమాట వాగ్యుద్ధం జరిగిందని, దానిమీదట చిట్టమూరు దశరథరామరెడ్డి హెడెం దశరథరామరెడ్డిని చేతితో కొట్టాడని, ఆమీదట అతను వెంకటరెడ్డి వగైరాలను బెదిరించివెళ్లిపోయాడని తెలుస్తున్నది. ఆతగాడు అంతటితోపోయాడని వెంకటరెడ్డి వార్లు అనుకున్నారు.

కాని, ఆరాత్రి 8, 9 గంటలమధ్య హెడెం దశరథరామిరెడ్డి రామరమణుడుతో దాదాపు పందమంది జనాన్ని వెంటకొని నినాదాలతో పాటూరువైపు వస్తున్నాడట. పాటూరుకు రెండుఫర్లాంగులదూరాన వుండగా, ఈ నినాదాలువిని, అది మామూలుగా వుండే కమ్యూనిస్టుల హడావిడే అనుకున్నారటగాని, ఫర్లాంగుదూరాని కొచ్చేసరికి కమ్యూనిస్టు నినాదాలతోపాటు "వెంకటరెడ్డిని ఖూనీచేయాలె" అనే నినాదం వినబడిందని, ఆ సమయంలో వెంకటరెడ్డి, అతని కుమారుడు దశరథరామిరెడ్డి మరికరూయింట్లో లేరని, ఈ నినాదంవిని మాలవాడకొచ్చి, గ్రామంలోకి ఒక్క మనుషులనుపిలిచిపంపి, వెంకటరెడ్డి, దశరథరామిరెడ్డి, యితర వినివచ్చిన వెంకటరెడ్డి తమ్ముడు, ముగ్గురూ- ఇది సాయంకాలం జరిగిన సంఘటన పర్యవసానంగా వుంటుందని వూహించి, ఆత్మరక్షణకు ఒక బరిసె, కత్తి, ఒక

● తరువాయి 5 వ పేజీలో

అమ్మకానికి మంచి పలాప్ విత్తు

* * * * * *

మేలురకం పలావువడ్లు అమ్మకానికి నా వద్ద వున్నవి.
కావలసినవారు ఈదిగువ అడ్రసులో కనుగొనవచ్చును.

—లేబూరు రాధాకృష్ణారెడ్డి,

★ విశాలాంధ్రలో జయప్రదముగా రెండవవారము నడచుచున్నది ★

ఎం. కె. ఎం. వారి.

# మరదలు పెళ్లి

సూర్యకుమారి... జానకి.
క్రిష్ణకుమారి... లక్ష్మీకాంత.
ముక్కామల... శ్రీరామమూర్తి
దొరసామి.... వెంకట....

డైరెక్టర్ & ప్రొడ్యూసర్
ముక్కామల కృష్ణమూర్తి


"లక్ష్మీ నన్ను నమ్మలేవూ? గిరిజకు ద్రోహం చేస్తానా?"
_డాక్టర్ ప్రకాశ్, భారతితో_


"తప్పు బావా! నమ్మించి ద్రోహం చేస్తావా?" _గిరిజ.

ఆంధ్రసీడెడ్ డిస్ట్రిబ్యూటర్సు, జనతా ఫిక్చర్స్, గాంధినగర్ విజయవాడ.


Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 170 Thipparajuvari St., Nellore.